
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 26 అక్టోబర్ 2025 పేజీలు : 14



2 లో..



కోదాడలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కవాతు

# తెలంగాణలోనే అతి పెద్ద జాబ్ మేళా



- గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయం
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి
- వేల మంది నిరుద్యోగులకు గొప్ప అవకాశం
- జాబ్ మేళాకు 40,000 మంది రిజిస్ట్రేషన్
- ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులకు జాబ్ ఆఫర్ లెటర్లు అందజేసిన మంత్రి ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు

**హుజూర్ నగర్ అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)**

గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా హుజూర్నగర్ లో మెగా జాబ్ మేళాను నిర్వహించినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తాము తలపెట్టిన జాబ్ మేళా విజయవంతమైనందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని భావించామని, అందుకే హుజూర్నగర్ లాంటి గ్రామీణ ప్రాంతంలో ఈ జాబ్ మేళాను నిర్వహించినట్లు తెలిపారు. శనివారం అయన ...మిగతా 2లో





## నిరుద్యోగ జాబ్ మేళా సక్సెస్

-జాబ్ మేళా కు భారీ స్పందన
-275 కంపెనీలు, 40 వేల మందికి ఇంటర్వ్యూలు
-ప్రజా ప్రతినిధులు,అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి ఉత్తమ్

2 లో..



2 లో..

## మిల్లర్లు వెంటనే బ్యాంక్ గ్యారంటీలు అందజేయాలి

- మిల్లర్స్ సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

## ఈ నెల 27న లాటరీ పద్ధతి ద్వారా నూతన మద్యం దుకాణాలు డ్రా

**భువనగిరి అక్టోబర్ 25(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

2025-27 సంవత్సరమునకుగాను ఏ4 మద్యం దుకాణాలకు లాటరీ పద్ధతి ద్వారా తేది 27న ( సోమవారం) సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్, రాజేంద్రనగర్, రాయగిరి, భువనగిరి మున్సిపాలిటీ, యాదాద్రి భువనగిరి జిల్లా నందు జిల్లా కలెక్టర్ చేతుల మీదగా జిల్లాకు సంబంధించిన (82) మద్యం దుకాణాలకు గాను (2776 )దరఖాస్తు లు స్వీకరించడం జరిగిందని అన్నారు. ఉదయం 11.00 గంటలకు లాటరీ పద్ధతి ద్వారా డ్రా తీయబడునని జిల్లా కలెక్టర్ నేడోక ప్రకటనలో తెలిపారు. కావున ఏ4 మద్యం దుకాణాలకు సంబంధించి 2025-27 సంవత్సరానికి గాను మద్యం పాలసీలో దరఖాస్తు చేసిన అభ్యర్థులు సోమవారం ఉదయం 10 గంటల వరకు వేదిక వద్దకు రాగలరని తెలిపారు.



# కోదాడలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కవాతు



**కోదాడ టౌన్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆవిర్భవించి 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా కోదాడ పట్టణంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు భారీ కవాతు ప్రదర్శన చేపట్టారు. ఖమ్మం క్రాస్ రోడ్ నుంచి రంగా థియేటర్ చౌరస్తా వరకు పలు ప్రాంతాల వరకు పద సంచాలన్ కొనసాగింది. ఈ సందర్భంగా రోడ్డు వెంట ర్యాలీలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు ప్రజలు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశ,దైవభక్తి కలిగి ఉండాలని ఆర్ఎస్ఎస్ భావాలను గ్రామీణ ప్రాంతాల్లోకి సైతం తీసుకువెళ్లాలని అన్నారు.

# మిల్లర్లు వెంటనే బ్యాంక్ గ్యారంటీలు అందజేయాలి

**ధాన్యం దిగుమతిలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించొద్దు**

**– మిల్లర్స్ సమావేశం లో కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**మిర్యాలగూడ, అక్టోబర్ 25,( ప్రజాజ్యోతి ):**

ధాన్యం సేకరణలో భాగంగా ఈ వానాకాల సీజన్ కు సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లర్లు తక్షణమే బ్యాంక్ గ్యారంటీలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శనివారం ఆమె మిర్యాలగూడ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంకా బ్యాంకు గ్యారంటీలు సమర్పించని మిల్లర్లు తక్షణమే బ్యాంకు గారెంటీలు సమర్పించా లని కోరారు.ధాన్యం సేకరణలో భాగంగా ఈ వానకాలం ధాన్యాన్ని మిల్లర్లు ఎప్పటికప్పుడు వారి మిల్లులలో దిగుమతి చేసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించ వద్దన్నారు.అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాలవద్ద, పంటపొలాలలో దాన్యం తడిసిపోయేందుకు అవకాశం ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని దిగుమతి చేసు కోవడంలో జాప్యం చేయకుండా మిల్లులకు ధాన్యాన్ని తరలించాలన్నారు. వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు




వెంటనే దిగుమతి చేసుకొని రైతులకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్అవంతిపురం లోని సూర్యతేజ రైస్ ఇండస్ట్రీస్ ను సందర్శించి అక్కడ ధాన్యం ప్రాసెసింగ్ ప్రక్రియను పరిశీలించారు. అంతేకాక బాయిల్డ్ రైసు, డ్రైయర్స్ తదితర అంశాలను మిల్ ఓనర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ,మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ వెంకట రమణ చౌదరి (బాబి),కోశాధికారి గందె రాము,అధికారులు, మిల్లర్లు ఉన్నారు.



# తెలంగాణలోనే అతి పెద్ద జాబ్ మేళా

**గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయం**

**-రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి**

**-వేల మంది నిరుద్యోగులకు గొప్ప అవకాశం**

**-జాబ్ మేళాకు 40,000 మంది రిజిస్ట్రేషన్**

**-ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులకు జాబ్ ఆఫర్ లెటర్లు అందజేసిన మంత్రి ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు**

(మొదటి పేజీ తరువాయి)

సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ హుజూర్నగర్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా ఇప్పటివరకు ఎక్కడ నిర్వహించలేదని, తెలంగాణలోనే ఇది అతి పెద్ద జాబ్ మేళా అని అన్నారు. దీనివల్ల హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలు,ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగులకు ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని, కంపెనీలు అక్కడికక్కడే ఉద్యోగాలలో నియమిస్తూ ఆఫర్ లెటర్లు కూడా ఇచ్చాయని తెలిపారు. నీళ్లు ,నిధులు, నియామకాలు అనే మూడు అంశాలపై తెలంగాణ వచ్చిందని, దానిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ,అందులో భాగంగా ఇప్పటివరకు ప్రభుత్వ రంగంలో 75 వేల ఉద్యోగాలు కల్పించామని, ప్రైవేట్ సెక్టార్లో సైతం పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చేందుకు ఈ జాబ్ మేలాను చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించే మెగా జాబ్ మేళాలో సుమారు 275 కంపెనీలు పాల్గొని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని, ముఖ్యంగా డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ, సింగరేణి కాలరీస్ సహకారంతో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేశామని, ఐటి, సర్వీస్ సెక్టార్, మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్, ఫార్మా, సిమెంట్ తదితర కంపెనీలన్నీ హుజూర్నగర్ కు వచ్చి గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. శుక్రవారం నాటికి జాబ్ మేళాకు 40,000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని రెండు రోజులపాటు జాబ్ మేళా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిర్ణయం మేరకు నిర్ణయించడం జరిగిందని అందుకు తగ్గట్టుగానే అభ్యర్థులకు భోజన ,వసతి సౌకర్యాలు కల్పించామని చెప్పారు. అభ్యర్థులందరూ ప్రశాంతంగా జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని అన్నారు.డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ రాజేశ్వర్రెడ్డి ,సింగరేణి కాలరీస్ సంస్థ హెచ్ఆర్ మేనేజర్ చంద్ర మాట్లాడారు.మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సూర్యాపేట, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఎస్పీలు, అదనపు కలెక్టర్ సీతారామ రావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఆయా కంపెనీల ద్వారా ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులకు జాబ్ ఆఫర్ లెటర్ లను అందజేశారు.

# నిరుద్యోగ జాబ్ మేళా సక్సెస్

**-జాబ్ మేళా కు భారీ స్పందన**

**-275 కంపెనీలు, 40 వేల మందికి ఇంటర్వ్యూలు**

**-ప్రజా ప్రతినిధులు,అధికార యంత్రంగానికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి ఉత్తమ్**

**హుజూర్ నగర్ అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)**

హుజూర్ నగర్ జాబ్ మేళా భారతదేశం లోనే అరుదైన కార్యక్రమం అని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సుమారు 275 కంపెనీలు హుజూర్నగర్ కు వచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే పేరుపొందిన కంపెనీలు ఈ జాబ్ మేళాకు హాజరయ్యాయని తెలిపారు.శనివారం అయన సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ లో మెగా జాబ్ మేళా ప్రారంభించిన అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మెగా జాబ్ మేళాకు రావాల్సిందిగా తాను స్వయంగా కంపెనీల ప్రతినిధులతో మాట్లాడటం జరిగిందని ,ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విస్తృత ప్రచారం కల్పించామని, అందుకు తగ్గట్టుగానే భారీ స్పందన వచ్చిందని, ఇందుకు సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న విషయం పై ప్రత్యేక శ్రద్ధ వహించిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని పోస్టులు నింపాలనే దృఢ సంకల్పంతో ఉన్నారని, అందులో భాగంగానే పబ్లిక్ అండర్ టేకింగ్స్ లో రాష్ట్ర వ్యాప్తంగా 20 నెలల కాలంలో 75000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే,ఈ జాబ్ మేళా ద్వారా ప్రైవేట్ రంగంలో సైతం పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో జాబ్ మేళా నిర్వహించామని తెలిపారు .గ్రామీణ ప్రాంతంలో సరైన ఉద్యోగ అవకాశాలు లేకపోవడం, తెలుగు మీడియం లో చదవడం వల్ల గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు అవకాశాలు తక్కువగా ఉంటాయని,ప్రత్యేకించి తండాలు, హరిజన ,గిరిజన, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉన్నాయని చెప్పారు. ఈ జాబ్ మేళా ద్వారా గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఎక్కువ ఉద్యోగాలు కల్పించే అవకాశం దొరికిందని, ఇలాంటి జాబ్ మేళాల ద్వారా ప్రజల జీవితాల్లో సమూల మార్పులను తీసుకురావచ్చని, ఉద్యోగాలు కల్పించడం ద్వారా కుటుంబాలు బాగుపడతాయని ఆయన అన్నారు. జాబ్ మేళాను విజయవంతం చేయడంలో డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఆఫ్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ, సింగరేణి కాలరీస్, జిల్లా యంత్రాంగం, ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రం గాలు, సహకరించిన అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 275 కంపెనీలు, 40 వేల మందికి ఇంటర్వ్యూలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని ,తమ ప్రభుత్వం ప్రైవేటు ద్వారా ఉద్యోగాలు కల్పించేందుకు చేస్తున్న కృషికి ఇది నిదర్శనం అని అన్నారు.ఇంటర్వ్యూలకు హాజరైన వారు ఉద్యోగాల్లో చేరేవరకు తాము నిరంతరం పర్యవేక్షిస్తామని మంత్రి తెలిపారు.

# సంధ్య పారా మెడికల్ కళాశాల లో స్వాగతోత్సవ వేడుకలు

ముఖ్య అతిధిగా హాజరైన సింగణబోయిన మల్లేశం




భువనగిరి,అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణం లోని సంధ్య పారామెడికల్ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు ఘనంగా,జరిగాయి. కార్యక్రమం లో ముఖ్య అతిధిగా కళాశాల కరస్పాండంట్ సింగణబోయిన మల్లేశం పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ గోద సంపత్ కుమార్ మాట్లాడుతు పారామెడికల్ కోర్సులా యొక్క ప్రాధాన్యత గురించి వివరించి ఉపాధి అవకాశల గురించి తెలిపారు.ఈ కార్యక్రమం లో వెంకట రాజు వెంకటేష్,సారిక,నాన్సీ పాల్గొన్నారు.

# దళారులను నమ్మకుండా, ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- సింగిల్ విండో చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి

- చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి)

దళారులను నమ్మకుండా, ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఎస్సిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం రోజున భూదాన్ పోచంపల్లి మండలంలోని కనుముక్కుల, దంతూర్, భీమనపల్లి, జుబ్లాక్ పల్లి, దోతిగూడెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ సామమోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సుర్వి వెంకటేష్ గౌడ్, మర్రి రాజిరెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేణిగుంట్ల లాలయ్య యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్లు కంబాలపల్లి సత్తయ్య, కుసుకుంట్ల అలివేలు కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ధోటి కుమార్ యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య, ప్రధాన కార్యదర్శులు బోదాసు ఈదయ్య, తోట శ్రీనివాస్, కాంగ్రెస్ కిసాన్ మండల అధ్యక్షులు ఫకీరు యాదిరెడ్డి, ఎస్సీ సెల్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లబండగూడెం గ్రామం ఘనంగా నాగులచవితి మహోత్సవం .





కోదాడ రూరల్ అక్టోబర్ 25బీ ప్రజా జ్యోతి

మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం రామాపురం క్రాస్ రోడ్డు లో నాగుల చవితి మహోత్సవాలు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి(పుట్ట) దేవాలయంలో నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు . ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, ముళ్లపాడు శ్రీ సీతారామాంజనేయ భక్తబృందం వారిచే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, 5000 పైగాభక్తులకు అన్నదాన కార్యక్రమం పాల్గొన్నారు , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పుట్టలో పాలు పోసి తమ మొక్కులను చెల్లించుకున్నారు. నిర్వాహకులు ఏర్పాటుచేసిన అందమైన కార్యక్రమంలో ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు. ఆదివారం నాగ పంచమి సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మాల ధారణ స్వాములకు ప్రత్యేక రోజున కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

# ఎన్ జి కళాశాల స్టాఫ్ క్లబ్ కార్యదర్శిగా సుధాకర్

పూర్వ విద్యార్థిగా తనకు దక్కిన అరుదైన గౌరవమ్

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా

కార్యదర్శి చిలుముల సుధాకర్

నల్గొండ అక్టోబర్ 25(ప్రజా జ్యోతి)



నాగార్జున ప్రభుత్వ కళాశాల స్టాఫ్ క్లబ్ కార్యదర్శిగా చిలుముల సుధాకర్ ఎన్నికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ తెలిపారు. శనివారం జరిగిన ఎన్ జి కళాశాల అధ్యాపకుల విస్తృత స్థాయి సమావేశంలో స్టాఫ్ క్లబ్ కార్యదర్శిగా సుదాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ.. ఎన్ జి కళాశాల స్టాఫ్ కు ఎదురయ్యే అన్ని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కళాశాల పూర్వ విద్యార్థిగా తనకు దక్కిన అరుదైన గౌరవమని అన్నారు. తనను నమ్మి తన మీద బరువైన బాధ్యతను పెట్టినందుకు ఉద్యోగులందరికీ దన్యవాదాలు తెలిపారు. నూతంగా ఎన్నికైన కార్యవర్గం. అధ్యక్షులు డా. పరంగి రవికుమార్, కార్యదర్శి చిలుముల సుధాకర్. సభ్యులు డా. ఆదె మల్లేశం, వెంకట్ రెడ్డి, వాసుదేవు, గోవర్ధనగిరి, శివరాణి, వెంకటేశం. నూతన కార్యవర్గాన్ని డా. అంతటి శ్రీనివాస్, డా. ప్రసన్న కుమార్, డా. వెల్దండి శ్రీధర్, బి. నాగరాజు, డా. అనిల్ అబ్రహం, డా. మునిస్వామి, డా. భాగ్యలక్ష్మి, డా.జ్యోత్స్న, ఇతర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వారిని అభినందిచారు.

# పెండింగ్ కేసులు త్వరితగిన పూర్తి చేయాలి

ప్రధాన న్యాయ మూర్తి జయరాజు

భువనగిరి,అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా,ప్రధాన న్యాయమూర్తి ఎ,జయరాజు అధ్యక్షతన శనివారం జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిం చారు.ఈ సమావే శంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని క్రిమినల్ కేసుల పరిష్కారానికి ఎటువంటి,జాప్యం లేకుండా తీసుకో వాల్సిన చర్యలపై నాన్ బెయిలబుల్ పెండింగ్ ముద్దాయిల హాజరు,జైలులో విచారణ ఎదుర్కొంటున్న ఖైదీల కేసుల,త్వరితగతిన పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు,డిసెంబర్ 13వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్,అదాలత్ లో అధిక కేసులు పరిష్కారానికై తీ సుకోవాల్సిన చర్యలు అం ాలపై చర్చించారు.అలాగే కేసులను త్వరగా క్లోజ్ చేయాలనీ పోలీసులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి.ముక్తిద,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవి లత,అదనపు డిసిపి లక్ష్మీనారాయణ, అదనపు జిల్లా కలెక్టర్ వీరారెడ్డి, ఎసిపిలు,మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ నాయుడు,సబ్ జైలు సూపరింటెండెంట్ నెహ్రూ భువనగిరి,టౌన్ సి ఐ రమేష్ చంద్రబాబు పాల్గొన్నారు.



# కాటికాపరులకు అవగాహన కార్యక్రమం .. మున్సిపల్ కమిషనర్

నల్గొండ టౌన్ అక్టోబర్ 25(ప్రజా జ్యోతి)

నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో గల స్మశాన వాటికల్లో ఇష్టారీతిన డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజల నుంచి కంప్లైంట్స్ వస్తున్న నేపథ్యంలో పురపాలక సంఘ పరిధిలోని కాటికాపరులతో మున్సిపల్ కమిషనర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారితో ప్రజల నుంచి ఇష్టారీతిన డబ్బులు వసూలు చేయవద్దని మరియు అలా చేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు మరియు స్మశాన వాటికలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నా కూడా కమిషనర్ దృష్టికి తీసుకురావాలని చెప్పడం జరిగింది. ఈ మీటింగ్ లో వారితో కమిషనర్ తో పాటు సానిటరీ సూపర్వైజర్ గడ్డం శ్రీనివాస్ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ నంద్యాల ప్రదీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నాంపల్లిలో రూ. 24 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**నాంపల్లికి మహాశర్ద**

**పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు**

**ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధర పొందాలి**

**పసునూరులో రెండు లైన్ల తార్ రోడ్డు పనుల శంకుస్థాపన**

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**నాంపల్లి, అక్టోబర్,25(ప్రజా జ్యోతి)**



:మండల కేంద్రంలో 24 కోట్ల రూపాయల వ్యయంతో శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి కేతపల్లి క్రాస్ రోడ్ వరకు నిర్మించనున్న నాంపల్లి పట్టణ పోర్షన్ రోడ్డు వెడల్పు పనులు, డ్రైనేజీ నిర్మాణ పనులకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి శంకుస్థాపన చేశారు. దీంతో నాంపల్లి రోడ్లకు మహాశర్ద పట్టనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోకుండా రైతులు తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి, ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని తెలిపారు. అనంతరం మండలంలోని పసునూరు గ్రామం నుండి వెంకటం పేట మీదుగా నాగార్జునసాగర్ రోడ్డు వరకు రెండు లైన్ల తారు రోడ్డుకు పసునూరు లో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, తాజా మాజీ జడ్పీటిసి సభ్యులు ఏవి రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, శీలం జగన్మోహన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ మండల నాయకులు పెద్దిరెడ్డి సంజీవ రెడ్డి రాజు, నాంపల్లి ఎంపీడీవో శర్మ, నాంపల్లి తహసీల్దార్ గూగులోతు దేవా సింగ్, డిసిబి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, సిపిఐ మండల కార్యదర్శి రమేష్, తాజా మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీకేఎస్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి



**చివ్వెంల అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):**

తాటి చెట్లు,ఈత చెట్లు నరికే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల కృష్ణయ్య గౌడ్ అన్నారు.శనివారం చివ్వెంల మండలంలోని బండమీద చందుపట్ల గ్రామంలో కేజీకేఎస్ నాయకులతో కలిసి మహాసభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ నెల 27న తుంగతుర్తిలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర గార్డెన్ లో జరిగే ఆ సంఘ జిల్లా 4వ మహాసభలకు గీతకార్మికులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ ఆత్మకూర్(ఎస్)మండల అధ్యక్షులు నోముల వెంకన్న గౌడ్,చందుపట్ల సొసైటీ అధ్యక్షుడు శిగ యాదయ్య గౌడ్,నాయకులు శిగ విజేందర్,శిగ ఉప్పలయ్య, సైదులు, అంజయ్య, గుణగంటి బుచ్చయ్య, శ్రీను, సోమయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ యాప్ ను తొలగించాలి

**- అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి**

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి)**

అంగన్వాడి ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఎన్.హెచ్.టి.ఎస్ యాప్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి అన్నారు. శనివారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని అంగన్వాడి ఉద్యోగుల సమావేశానికి జయలక్ష్మి హాజరై మాట్లాడుతూ మేనిఫెస్టో ప్రకారం అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం 18000 రూపాయలను ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలను కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, అంగన్వాడి ఉద్యోగులు జంగమ్మ, వసంత, శోభ, ప్రమీల, ఉమా, రాణి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర

**హాలియా,అక్టోబర్25(ప్రజా జ్యోతి)**


ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని దళారులకు అమ్మి మోసపోవద్దని మండల తహసీల్దార్ రఘు తెలిపారు.మండలంలోని చింతగూడెం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావలసిన సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఏపిఎం లక్ష్మీనారాయణ, వెలుగు సిబ్బంది, సమభావన సంఘం మహిళలు పాల్గొన్నారు.



# ఎడమ కాల్వలో వృద్ధురాలి గల్లంతు

**మిర్యాలగూడ,అక్టోబర్ 25, ( ప్రజాజ్యోతి ):**

ప్రమాదవశాత్తు సాగర్ ఎడమ కాల్వలో వృద్ధురాలు గల్లంతు అయిన సంఘటన శనివారం మిర్యాలగూడ మండలం కూర్యతండాలో జరిగింది.రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన ధనావత్ దర్జిన్ (80) అనే వృద్ధురాలు బట్టలు ఉతికెందుకు శనివారం ఎడమ కాల్వ కి వెళ్ళింది. ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో గల్లంతు అయింది. గల్లంతైన దర్జిన్ కోసం బంధువులు వెతికిన ఆచూకీ దొరకలేదు. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.



# నాగమ్మ తల్లీ.. చల్లగా చూడమ్మా

**భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు**

**మిర్యాలగూడ,అక్టోబర్ 25,( ప్రజాజ్యోతి ):**

నాగుల చవితి పర్వదినాన్ని శనివారం నియోజకవర్గ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించారు. వేకువజామున సమీప ఆలయాల వద్ద ఉన్న పుట్టల వద్దకు చేరుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. చలివిడి, ఆవు పాలు, గుడ్లు



నైవేద్యంగా సమర్పించి మొక్కులుతీర్చుకున్నారు. విష జంతువులుగా పరిగణించే సర్పాలను కూడా హైందవ సాంప్రదాయంలో దేవతలుగా పూజించటం ఆచారంగా వస్తుంది. ఆదిశేషున్ని విష్ణుమూర్తి పాన్పుగా చేసుకోగా, మహాశివుడు మెడలో ధరించి సర్పాలకు గొప్ప స్థానం కల్పించారు. అలాంటి వాటి వలన తమకు ఎలాంటి దోషాలు, ఇబ్బంద ులు కలుగకుండా చూడాలంటూ భక్తులు వేడుకు న్నారు. అనంతరం సమీప ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

# మోత్కూర్ ట్రాన్స్ ఫార్మర్ రిపేరు సెంటర్లో కరెంట్ షాక్ తో వర్కర్ మృతి



**మోత్కూర్ అక్టోబర్ 25(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ట్రాన్స్ఫార్మర్ రిపైర్ సెంటర్లో పనిచేస్తున్న వర్కర్ కరెంట్ షాక్ తో మృతి చెందాడు. సెంటర్ లో ఎల్వీ వైండర్ వర్కర్ గా పని చేస్తున్న ఆత్మకూరు (ఎం) మండలం పారుపల్లి గ్రామానికి చెందిన మద్దిపడిగ భాస్కర్ రెడ్డి (23) శనివారం మధ్యాహ్నం వైండింగ్ చేసిన ట్రాన్స్ ఫార్మర్ టెస్టింగ్ చేస్తుండగా షాక్ కొట్టింది. తోటి వర్కర్లు గమనించి వెంటనే కరెంట్ ఆఫ్ చేసి స్పృహ లేకుండా పడిపోయిన అతన్ని హుటాహుటిన 108లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే చనిపోయాడు. రిపేరు సెంటర్ లో మెయింటనెన్స్ సరిగ్గా లేక పోవడం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే కరెంట్ షాక్ తో భాస్కర్ రెడ్డి చనిపోయాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. భాస్కర్ రెడ్డికి వివాహం కదిరి ఎంగేజ్మెంట్ అయ్యిందని, మరో రెండు నెలల్లో వివాహం జరగాల్సి ఉంది. భాస్కర్ రెడ్డి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# ఆరుగాలం పండించిన పంట.!

## మొలకెత్తిన వరి ధాన్యం..

## రైతులకు శాపం

నార్కట్ పల్లి , అక్టోబర్ 25 ( ప్రజా జ్యోతి ): అకాల వర్షాల వల్ల మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులు రైపోసిన ధాన్యం రాశులు అకాల వర్షాల కారణంగా పూర్తిగా వరి ధాన్యం తడిసి మొలకెత్తింది. ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనూ, కల్లాలలోను ఆరబోసిన ధాన్యం నీటిలో నాని, మొలకలు వచ్చాయి. కొనుగోలు కేంద్రాలు సక్రమంగా పనిచేయకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. కొనుగోలు రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై ఆరబోవలసి వస్తుంది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అధికారుల జాప్యం వల్ల ఆరుగాలం కష్టపడ్డ



తమ శ్రమ వృధా అయిపోయిందని.రైతులు కన్నీరు పెట్టుకున్నారు.రైతులకు వర్షం వచ్చినప్పుడు కష్టాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కొనుగోలు కేంద్రలలో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుందంటున్న ప్రభుత్వం త్వరగా సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు .



# పిఏసిఎస్ కొనుగోళ్ల కేంద్రాలకు ధాన్యం తరలించి మద్దతు ధర పొందాలి - నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

**నిడమనూరు, అక్టోబర్25(ప్రజాజ్యోతి):**

పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి మద్దతు ధర పొందాలన్నారు.అదేవిధంగా సన్న రకం ధాన్యాన్ని పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలకు సన్నరకం ధాన్యానికి తరలించి బోనస్ రూ.500 పొందాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు.పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అన్నారు.శనివారం నిడమనూరు మండలకేంద్రంలోని మార్కెట్ కార్యాలయ ఆవరణలో నిడమానూరు పిఏసిఎస్ దోడ్డు రకం ధాన్యం కొనుగోళ్ల కేంద్రాన్ని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్



ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా 44 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.నాణ్యమైన దాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని రైతులను కోరారు.రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని,డబ్బులు వెంటనే పడేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నిర్వాహకులు రైతులకు సహకరించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.ప్రభుత్వ తరుపున




కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం తడవకుండా భద్రపరచుకునేందుకు టార్పాన్లు అందిస్తున్నట్ల తెలిపారు. గ్రామాలల్లో సన్న రకం ధాన్యాన్ని పిఏసిఎస్,ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు సన్నరకం వరి పండించిన రైతులకు రూ.500/- బొనస్ ఇస్తున్నామన్నారు.అదేవిధంగా రైతులు దళారులకు వడ్లు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ సూచనల మేరకు రైతులు తేమ, చెత్త,మట్టిలేని నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం మద్దతు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యుత్ కార్యదర్శి యడవెల్లి వల్లభ్ రెడ్డి, నిడమానూరు పిఏసిఎస్ చైర్మన్ విరిగినేని అంజయ్య, వైస్ సురుగురు శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పీటిసి రామేశ్వరి మట్టారెడ్డి, మాజీ సర్పంచ్లు విజయ్, మాజీ సర్పంచ్ ముంగి శివమారయ్య,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి, ఉన్నం చిన్నవీరయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాల్వా చంద్రశేఖర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి ధర్మా రెడ్డి, జైపాల్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు శ్రీను ,చేకూరి వంశీ, మేరెడ్డి సులోచన, గడ్డం గోవిందరెడ్డి,కంపసాగర్ రంగారెడ్డి, సిద్ధనూర్ వెంకటేశ్వర్లు , సోమవారిగూడెం గ్రామాపార్టీ అధ్యక్షులు చెరక శ్రీను,జూలకంటి విజయకుమార్ రెడ్డి,ఐతగోని మధు, అలుగుబెల్లి సందీప్ రెడ్డి ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొంగరాల జానయ్య ,ముడి పవన్ ,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,ఏడీఏ సుచరిత,ఏవో ముని కృష్ణ,ఏఈవోలు,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సీఈవో జానయ్య గౌడ్, గ్రామస్థులు, రైతులు,తదితరులు,పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

**హుజూర్ నగర్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):**

అకాల వర్షాలకు వరి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తుంది. పంటలు పరిశీలన కమిటీలో కంబాల శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కొప్పోజు సూర్యనారాయణ కౌలు రైతుల రాష్ట్ర కార్యదర్శి, గుండు వెంకటేశ్వర్లు సిపిఐ పట్టణ కార్యదర్శి, దేవరం మల్లేశ్వరి మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి, జడ శ్రీనివాస్ ఏఐటియుసిజిల్లా అధ్యక్షులు, మామిడి నరసయ్య రైతు సంఘం పట్టణ కార్యదర్శి లు శనివారం హుజూర్ నగర్ లోని మఠంపల్లి రోడ్డులో అకాల వర్షాలకు వరి పంట నష్టపోయిన పంట పొలాలను తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులు అతివిష్టికో, అనావృష్టి కో రైతాంగం నష్టపోవాల్సిన పరిస్థితి వస్తుంది. ఇటవలి కాలంలో అకాల వర్షాలు కురేయడంతో అనేకమంది రైతుల పంట పొలాలు నేలకు పడిపోవడం జరిగింది. దీంతో పంట చేతికి వచ్చే సమయంలో ఈ నష్టం జరిగిందని రైతులు ఆందోళన పడుతున్నారు. వడ్డీల కు తెచ్చి పెట్టుబడులు పెట్టి, కౌలు తీసుకున్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పంట పొలాల్లో ఎక్కువమంది కౌలు రైతులే ఉన్నారు వారి పరిస్థితి చాలా దారుణంగా ఉంది. తక్షణమే ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి నష్ట పరిహారం చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో పొనుగుపాటి వాసుదేవరావు, ఇందిరాల వెంకటేశ్వర్లు, పులిచింతల అంజిరెడ్డి, మామిడి వెంకయ్య, దేవరం రవీందర్ రెడ్డి, దేవరం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చండూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు పాల్గొన్న ఎమ్మెల్సీ:నెల్లికంటి సత్యం





## మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చండూరు అక్టోబర్ 25(ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా చండూరు పట్టణంలో 2.90 కోట్ల వ్యయంతో ( చెనిగ కుంట చెరువు ) సుందరీకరణ పనులకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి శంకుస్థాపన చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. అనంతరం స్థానిక నాయకులతో కలిసి చెరువుకట్టను పరిశీలించిన ఎమ్మెల్యే.చండూరు పట్టణంలో రోడ్డు వెడల్పు నిర్మాణ పనులను,రోడ్డు వెడల్పులో భాగంగా ఉన్నత పాఠశాల వద్ద అడ్డుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ ను అక్కడ నిర్మించిన డ్రైనేజీ కాలువను పరిశీలించారు.యజమానులతో మాట్లాడి అడ్డుగా ఉన్న షాపుల ని తొలగించాలని స్థానిక నాయకులకు అధికారులకు సూచించారు. చండూరు మండలం తాస్కాని గూడెం గ్రామం నుండి చండూరు టౌన్ వరకు 13 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు వెడల్పు నిర్మాణ పనులకు శంకుస్థాపన,చండూరు మండలం ఇడికుడ గ్రామం



నుండి ఘట్టుప్పల్ మండలం తెరట్ పల్లి వరకు 30 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు వెడల్పు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గుండ్రపల్లిలో నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (ఎన్ డి సి ఎం ఎస్) లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి ప్రారంభించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

# మీ చేతుల్లోనే పసి ప్రాణాలు... క్షేమంగా గమ్యం చేర్చండి

## డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అప్రమత్తం గా ఉండాలి

### - జిల్లా రవాణా కమిషనర్ వాణి

### ట్రస్మా ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

**మిర్యాలగూడ, అక్టోబర్ 25,( ప్రజాజ్యోతి )**

: చిన్నారుల పసిప్రాణాలు మీ చేతుల్లోనే ఉంటాయి ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి, విద్యార్థులను క్షేమంగా గమ్య స్థానాలకు చేర్చాలని జిల్లా రవాణా శాఖ కమిషనర్ వాణి కోరారు. శనివారం ట్రస్మా ఆధ్వర్యంలో పట్టణంలోని తూడి ఫంక్షన్ హాల్ లో ప్రైవేట్ పాఠశాల బస్సుల భద్రత పై డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె





మాట్లాడుతూ పాఠశాల బస్సు డ్రైవర్లు క్రమశిక్షణతో, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా వాహనాలు నడపాలన్నారు. మొబైల్ ఫోన్లు వాడకుండా, అతి వేగంగా వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. విద్యార్థుల ప్రాణ భద్రతే ప్రధాన కర్తవ్యంగా ప్రతి డ్రైవర్ భావించాలన్నారు. చిన్న తప్పిదం పెద్ద గాయాన్ని మిగులుస్తుందని, ఎలాంటి పొరపాటు లేకుండా డ్రైవర్లు కృషి చేయాలన్నారు.నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. యాజమాన్యాలు ఎప్పటికప్పుడు డ్రైవర్లను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి చంద్రశేఖర్ గౌడ్, ఎంవీఐలు స్వప్న, కే శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు,ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వంగాల నిరంజన్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాసచారి, పట్టణ అధ్యక్షుడు వరప్రసాద్, ఓరుగంటి శ్యామ్ సుందర్, శ్రీధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి అమరేందర్ రెడ్డి నర్సిరెడ్డి వెంకట్ సలీం దామోదర్ సురేందర్ రెడ్డి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల నుండి బంగారు పుస్తెల తాళ్లను, బైకు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

### వివరాలను వెల్లడించిన డి.ఎస్.పి కె. శివరాంరెడ్డి

### నిందితుడి వద్ద నుండి 15 లక్షల విలువగల 9.5 తులాల బంగారు ఆభరణాలు

### 02 మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**నార్కట్ పల్లి, అక్టోబర్ 25( ప్రజా జ్యోతి )**

మండల పరిధిలోని దాసరి గూడెం గ్రామానికి చెందిన ఉప్పుల సునీత 18.10.2025 రోజున ఉదయం 10 గంటల సమయంలో తన పత్తి చేనులో పనిచేసుకుంటూ ఉండగా ఆమె దగ్గరికి ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్ పై వచ్చి బైక్ దిగి ఆమెని మాటల్లో పెట్టి మెడలో ఉన్న మూడు తులాల పుస్తెలతాడును లాక్కొని వెళ్లడానికి ప్రయత్నిస్తుండగా ఆమె గట్టిగా అరుస్తూ అతన్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్న సమయంలో అటుగా వెళుతున్న పూలగోని సైదులు మరియు ఉప్పుల మోహన్ రెడ్డి అతని పట్టుకొని పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే నార్కట్ పల్లి పోలీసులు అక్కడికి చేరుకొని అతని అదుపులో తీసుకోవడం జరిగింది ఇట్టి ఘటనపై నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. శనివారం రోజున నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో నిందితుడి వివరాలను తెలిపిన నల్లగొండ డిఎస్పి కె.శివరాం రెడ్డి మాట్లాడుతూ నిందితుడు మునుగోడు మండలం పులిపలుపుల గ్రామానికి చెందిన బొలుగూరి శివను నార్కట్ పల్లి సీఐ కే.నాగరాజు ఆధ్వర్యంలో ఎస్సై డి క్రాంతి కుమార్ మరియు సిబ్బంది అరెస్టు చేశారని తెలిపారు. ఇట్టి చైన్ స్నాచింగ్ కేసు దర్యాప్తులో భాగంగా పైన తెలిపిన నిందితుడిని విచారించగా నేరస్తుడు చెడు వ్యసనాలకు బానిసగా మరియు జులాయిగా తిరుగుతూ చైన్ స్నాచింగ్ మరి బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నాడు ఈ క్రమంలోనే నల్లగొండ రూలర్ మండలంలోని మీరులోని గూడెం అప్పాజీపేట, చర్లపల్లి గ్రామం, మునుగోడు మండలంలోని కాల్వల పల్లి గ్రామంలో, నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు జాతర సందర్భంగా చెరువుగట్టు జాతరలో ,పోతనేనిపల్లి గ్రామంలో గొలుసు దొంగతనాలకు పాల్పడినాడు అంతకు ముందు సాక్షి ఆఫీస్ ఆర్జాల బావి వద్ద పల్సర్ 220 బైక్



మరియు నార్కట్ పల్లి ఫ్లైఓవర్ దగ్గర స్పెండర్ ప్లస్ బైక్ దొంగతనం చేయడం జరిగింది. ఆ రెండు మోటార్ సైకిల్ ను ఉపయోగించి ఒంటరిగా వెళ్లే మహిళల్ని టార్గెట్ చేస్తూ వారితో మాటలు కలిపి వారి మెడలో ఉన్న బంగారం పుస్తెలతాడు గొలుసులను లాక్కొని బైక్ పై పారిపోయేవాడు అతని ఒప్పుకోలు ప్రకారం అతని నుండి 9.5 బంగారు ఆభరణాలు విలువ 15.35 లక్షలు మరియు దొంగతనం చేయడానికి ఉపయోగించే 02మోటార్ సైకిల్ చేసుకున్న పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసును నార్కట్ పల్లి సిఐ కే. నాగరాజు ఆధ్వర్యంలో సమగ్ర విచారణ చేపట్టి నిందితుని వద్ద నుండి బంగారాన్ని రికవరీ చేసిన నార్కట్ పల్లి ఎస్సై డి. క్రాంతికుమార్ మరియు సిబ్బంది ఏఎస్ఐ ఆంజనేయులు, హెచ్ సి జవహర్, బి.రమేష్ ,ఎస్ డి జానీపాషా,కే. సత్యనారాయణ ,బండి గిరి బాబు, సిహెచ్ శ్రీకృష్ణ, కే. సురేష్ గౌడ్ లను నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ అభినందించారు.

# జాబ్ మేళా ద్వారా 4574 మందికి ఉద్యోగాల కల్పన

## -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**హుజూర్ నగర్ అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)**

హుజూర్ నగర్ లో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా 4574 మందికి ఉద్యోగాలు కల్పించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన హుజూర్ నగర్ లోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మెగా జాబ్ మేళా కు ఆన్లైన్ ద్వారా 40 వేల మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకొన గా 20463 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని, అందులో 3041 మంది ఉద్యోగాలు పొందారని మరో 1533 మంది ఫర్దర్ రిటైల్ ఇంటర్వ్యూ లో ఉన్నారని అన్నారు. ఐటీ ,ఎడ్యు టెక్నాలజీ మరియు స్కిల్స్ ట్రైనింగ్ విభాగంలో ఇంటర్వ్యూలకు 5547 మంది అభ్యర్థులు హాజరు కాగా, 827 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని,మరో 370 మంది అభ్యర్థుల ఉన్నత అర్హతల ఆధారంగా షార్ట్ లిస్ట్ జాబితాను రూపొందించినట్లు తెలిపారు. అలాగే సర్వీస్ మొబైల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ విభాగంలో 3850 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 391 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని, 804 మంది అభ్యర్థుల షార్ట్ లిస్టు రూపొందించినట్లు తెలిపారు.
మ్యానుఫ్యాక్చరింగ్ మరియు టెక్నికల్ రంగంలో 4520 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 610 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. బ్యాంకింగ్ ఫైనాన్స్ మరియు ఇన్సూరెన్స్ విభాగంలో 2440 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా ,713 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు.
ఫార్మా హెల్త్ కేర్ మరియు హాస్పిటాలిటీ విభాగంలో 2167 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 210 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని, మరో 195 మంది అభ్యర్థుల షార్ట్ లిస్టును రూపొందించామని చెప్పారు.ఆటోమొబైల్స్ రంగంలో 952 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా ,102 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని,154 మంది అభ్యర్థుల షర్ట్ లిస్టును సిద్ధం చేశామని తెలిపారు.లాజిస్టిక్ మరియు ఎయిర్ పోర్ట్ రంగంలో 1047 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా,188 మంది అభ్యర్థులు ఉద్యోగాలు కు ఎంపిక అయ్యారని,10 మంది అభ్యర్థుల షార్ట్ లిస్టును రూపొందించినట్టు చెప్పారు. జాబ్ మేళాకు ఆన్ లైన్ ద్వారా 40 వేల మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, 20463 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు అయ్యారని,అందులో 3041 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని,మరో 1533 మంది అభ్యర్థుల షార్ట్ లిస్ట్ జాబితాను రూపొందించినట్టు పునరుద్ఘాటించారు.ముందుగా జాబ్ మేళా ను రెండు రోజులు నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ ,ఇతర ప్రదేశాలలో జాబ్ మేళా నిర్వహించవలసి ఉన్న కారణంగా కొన్ని కంపెనీలు మాత్రమే ఆదివారం జాబ్ మేళాకు హాజరవుతున్న దృష్ట్యా ఆదివారం నిర్వహించదలచిన జాబ్ మేళాను వాయిదా వేసినట్లు స్పష్టం చేశారు. తిరిగి ఈ జాబ్ మేళాను ఎప్పుడు నిర్వహించేది తర్వాత ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు.హుజూర్ నగర్ లో నిర్వహించిన జాబ్ మేళాను విజయవంతం చేయడంలో సహకారం అందించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ అధికారులు,సిబ్బంది అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉచిత కంటిపొర చికిత్స శిబిరానికి అనూహ్య స్పందన

## సద్వినియోగం చేసుకుంటున్న మండల పరిసర ప్రాంత ప్రజలు

## నేడు కంటి ఆపరేషన్లు ప్రారంభం

**రామన్నపేట,అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)**

మునిపంపుల భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం లో దేవి రెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు దేవిరెడ్డి వీరేందర్ రెడ్డి – పద్మ (ఎన్. ఆర్.ఐ) సహకారంతో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కంటి పోరా చికిత్స శిబిరంకు పరిసర గ్రామాల నుండి అనూహ్య స్పందన వస్తుంది. నాలుగో రోజు జరిగిన చికిత్స శిబిరంలో 179 మందికి ఉచిత కళ్ళద్దాల పంపిణీ 80 మందికి ఆపరేషన్ కోసం పరీక్షలు నిర్వహించగా 30మందికి ఆపరేషన్ కోసం అపాయింట్మెంట్ ఇవ్వడం జరిగింది.వచ్చిన రోగులకు గ్రామ యువత 50 మంది స్వచ్ఛందంగా వచ్చిన వారికి చికిత్స చేయిస్తున్నారు. కక్కిరేణి, ఎన్నారం దుబ్బాక, లక్ష్మాపురం గ్రామాల ప్రజలు ఈ రోజు చికిత్స పరీక్ష చేయించుకుని,ఉచిత అద్దాలు తీసుకున్నారు. రేపు ఆదివారం ఉత్త



టూరు ఇస్కిల్ల గ్రామ ప్రజలు ఉచిత కంటిపొర చికిత్స ను సద్వినియోగం చేసుకోవాలని సమన్వయకర్త తోలుపునూరి చంద్రశేఖర్, బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ నేత్రాలయ కోఆర్డినేటర్ భానుప్రకాష్, కార్యక్రమ సమన్వయ కర్తలు తోలుపునూరి చంద్రశేఖర్, బొడ్డుపల్లి వెంకటేశం, అప్పం సురేందర్,గాదె కృష్ణ,జోగుల సాయి కుమార్, తుర్కపల్లి నరేష్,వేముల సైదులు,చింత గిరిబాబు, యాదాసు అరుణ్, మేడి అరుణ్, పెద్దిటి సాయి రెడ్డి,ఉయ్యాల స్టాలిన్, బత్తిని సందీప్,యాదాసు అజయ్, బూడిద గణేష్, చింటూ, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్..

## భారీగా నిధుల విడుదల..

**హైదరాబాద్,**

తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. పట్టణాల అభివృద్ధికి రేవంత్ సర్కార్ భారీగా నిధులు కేటాయించింది. పట్టణాభివృద్ధికి ప్రోత్సా హం ఇచ్చే విధంగా ప్రభుత్వం ఏకంగా రూ. 2,780 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధు లతో పట్టణాలు, నగరాల్లో పౌర మౌలిక సదుపాయాలను బలోపేతం చేసి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా 2,432 అభివృద్ధి పనులను చేపట్టనున్నారు.యూఐడీఎఫ్ నగరాభివృద్ధి నిధుల నుంచి ఈ ఆర్థిక సాయం మున్సిపాలిటీలకు అందనుంది.

**విజన్ 2027**

తెలంగాణ రైజింగ్ విజన్ 2027లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్కు బయట ఉన్న పట్టణాలు, గ్రోత్ హబ్లుగా మార్చడానికి ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను రూపొందించింది. ఈ ప్రాంతాల్లో వేగవంతమైన పట్టణీకరణ, పెరుగుతున్న జనాభా డిమాండ్లను దృష్టిలో ఉంచుకుని పనులను చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. నిధులను తక్షణమే విడుదల చేయాలని, ఆలస్యం లేకుండా టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. అయితే ఈ నిధుల కేటాయింపు నుంచి గ్రేటర్ హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీని మినహాయించారు. ఈ పనులన్నింటినీ 2026 మార్చి నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు.విడుదలైన నిధులను పట్టణ ప్రాంతాల్లోని కీలక మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించనున్నారు. వాటిలో ప్రధానంగా..

**నిధుల కేటాయింపులో ప్రాధాన్యత**

ఈ నిధుల కేటాయింపులో ప్రభుత్వం కొత్త మున్సిపాలిటీలు, విలీన గ్రామాలు ఉన్న ప్రాంతాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది. కేటాయింపుల వివరాలు ఇలా ఉన్నాయి..
ప్రతి కొత్త మున్సిపాలిటీకి: రూ. 15 కోట్లు
విలీన గ్రామాలతో ఉన్న మున్సిపాలిటీలకు: రూ. 20 కోట్లు
పాత మున్సిపాలిటీలకు: రూ. 15 కోట్లు
కొత్త కార్పొరేషన్లకు: రూ. 30 కోట్లు
పట్టణాల్లో రోడ్ల నిర్మాణం
డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల

**పార్కులు, కల్వర్టుల నిర్మాణం**

డబుల్ బెడ్రూం ఇండ్ల ప్రాంతాల్లో నివసించేవారికి ప్రాథమిక సదుపా యాల ఏర్పాటుకు నిధులు కేటాయించారు.మున్సిపల్ శాఖ ఈ నిధుల వినియోగానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రాధాన్యత క్రమంలో రూపొందిస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్టణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడానికి దోహదపడుతుందని ఆశిస్తున్నారు.



# అమరవీరులకు చేతులెత్తి నమస్కరిస్తూ, క్షమాపణ కోరుతున్నా:

**హైదరాబాద్,**

అమరవీరులకు, అమరవీరుల కుటుంబాలకు, తెలంగాణ ఉద్యమకారులకు చేతులెత్తి నమస్కరిస్తూ క్షమాపణ కోరుతున్నానంటూ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు ఉదయం గన్ పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించి కవిత జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో తాను ఎంపీగా, ఎమ్మెల్సీగా ప్రజా సేవ చేశానని గుర్తు చేశారు.